మన్మథుని బాణములకు గురియైరి.

“...............”

సుమారు నాలుగు గంటలాయెను ఎవరింటికి వారు మరలేరు.

తారోగాల్లో చాలారకాలున్నాయి. అందులో ముఖ్యమైనది ఆ వ్యాధుల టైఫాయిడ్. ఆచారికి యిదే సంకటం తండ్రికి, కొంతమట్టుకు ఆచారిసంగతి హూమర్ గా తెలిసింది. డబ్బుపంపడం తగ్గించేసు. ఆచారి మంచి కిలాడీగాడు. ఆచారిచేతిని రెండుఉంగరాలున్నాయి ఒకఉంగరం అమ్మేసు రెండోఉంగరం చెరిపి రెండుఉంగరాలు చేయించేసు తండ్రి అసలే సొమ్ము పంపడం మానేసాడు. అప్పుడు ఆచారి, తండ్రికి పద్యాలు చేసి కవరులో పెట్టి పంపడం మొదలెట్టేడు. ఒకనాడు తండ్రికి ఒకకవరువచ్చింది. ఆకవరులో ఒక పద్యంఉంది. ఆపద్యం ఇట్లనిచదివేడు.

సీ॥ విజయనగరం నేను విద్యాభివృద్ధికై
పరుగులిడుచు పోతి పణతికొరకు
విజయనగరం నేను విద్యాభివృద్ధికై
సంతసించిపోతి చానకొరకు
విజయనగరంనేను విద్యాభివృద్ధికై
యిలువీడిపోతినే యింతికొరకు
విజయనగరంనేను విద్యాభివృద్ధికై
అడుగునేపోతి అతివకొరకు

ఈపద్యంచదువగానే తండ్రి గుండెపగిలి పోయింది. వెంటనే బయలుదేరేడు విజయనగరం మధ్యను అనేక ఆలోచనలు చేయుచు ఆచారి గది దగ్గరకు ప్రవేశించి తలుపు తట్టాడు ఆచారి కళ్లు నులపుకుంటూ తలుపు తీసేడు. ఆచారి గుండె ఝల్లుమన్నది. తండ్రిగదిలోకి ప్రవేశించేడు. వారిద్దరును చాలచర్చ జరిగింది. ఆప్రశ్నోత్తరములు ఇచట వ్రాసి పాఠకమహాశయులకు విసుగు పుట్టించుటకు నాకిష్టములేదు. తుదకు ఆచారిని తండ్రి స్వగ్రామమునకు తీసికెళ్ళేడు. అహా! కాలచక్రం! ఎటువంటాచారి! ఎలా తయారయాడు!.

---

## మా విశ్వం

శ్రీపాద సత్యనారాయణ.

మధ్యాహ్నం 4-30 గంటలయింది కొంచం కాఫీ తాగి నిరుద్యోగపార్టుమెంటులో వున్న మెంబర్లందరమూ పీకాకుబయలుదేరాము స్టేషనుకి 5-30 గంటలకల్లా బస్సువచ్చింది. మా ఫ్రెండు వకడు చదువుచాలించి పట్నం నుండి వచ్చాసాడు. ఏమిరా? అంటేస్కూలులోజాయిన్ కాలేదన్నాడు డాబుగా! దీనిరహస్యము మాకు తెల్సుగా. ప్రస్తుతం స్కూలు ఫయినల్ పరీక్షలు ముచ్చా ముమ్మారన్నట్టు, మాదేశ్యేగా! నాలుగవయేడు ఎట్లా జాయనౌతాడుమరి స్వస్తిచెప్పాడు చదువుకి ఇక ఉద్యోగప్రయత్నం! స్వస్థలంలో యుంటే కొంచెం ఖర్చుతగ్గుతుందని రామపురం చేరేడు. మేమందరము పైరునుంచి యింటికివచ్చేసాము.

మరునాడు వుదయం 7-30 గంటలకల్లా టోయిలెట్టయి హాజరయ్యాడు విశ్వం-చేతిరిస్టువాచి వేళ్లమధ్యను గోల్డుఫ్లేకుసిగరెట్టు భుజముమీద బొమ్మతువ్వాలు, సూడకట్టుతో సహా. యేమిటాని కోపాలంటే, వుద్యోగప్రయత్నం చేయాలిరా అన్నాడు ఎందుకురా వేరేప్రయత్నం నీవు మా నిరుద్యోగడిపార్టుమెంటులో ప్రయత్నంచేయగూడదూ అన్నానేను. దీనికి యేసిఫార్సులూ అక్కరలేదు. లంచాలు యివ్వనక్కరలేదు. సెక్యూరిటీలు కట్టనక్కరలేదు కాళ్ళు పిసకనక్కరలేదు. కాఫీలు అందించక్కరలేదు. వుద్యోగస్తుల భార్యలను మంచి చేసుకొని వారికి యేవుపచారములో చేస్తూ వారిచే సిఫార్సులు పెనిమిటులకు చేయించుకోనక్కరలేదు ఇప్పుడురా అప్పుడురా అనిపించుకొని తిరుగనక్కరలేదు. తారపుగుల్ల వ్యాపారంచేసి చీవాట్లు తిననక్కర లేదు నీయిష్టంవచ్చినపుడు రావచ్చు వెళ్లొచ్చు. నీకు లాసా! జీతంవిషయమై ఆలోచింతువా సాధారణముగా నెలకు 31 యివ్వడంతప్పదు. డబ్బుబొక్కసంలో లేక యిరకటంచేత అప్పుడప్పుడు 30 కూడా యిస్తారు. యేడాది కోమారు 30 లోంచి రెండు తగ్గించి యిస్తారు. యెందుకంటే యిది జాగ్రత్తచేసి పెన్షనుక్రింద యిద్దామని. కావాలంటే నాలుగేండ్లకోకసారి 28 కి ఒకటి కల్పి యిచ్చేస్తారు అన్నా విశ్వంతో.

పాపం వుద్యోగముకోసం యెంతప్రయత్నించినా దొరకకపోవటంచేత జాయనయ్యాడు మా డిపార్టుమెంటులో కొన్నాళ్లు కాలక్షేపంచేసాడు. కొసకూ యిలాసాగదని వ్యవసాయం చేద్దామని ఆలోచించాడు. భార్య కాపురానికొచ్చింది. ఆయేడు పంట బాగానే పండింది. ఆనాడేయితను ఒక సత్తరకాయ కూడాలాగాడు. యిదియిలావుండనియ్యండి.

విశ్వంయింటిప్రక్కనేవుంది శాస్త్రిగారియిల్లు కొద్దోగొప్ప శాస్త్రిగారికి భూవసతివుంది. అరవైయేండ్లబాలవృద్ధు మీసాలుగెడ్డాలు ముగ్గుబుట్టవలె వున్నాయి. కూర్చున్నచోటునుంచి లేవలేడు. నాలుగో పెళ్లి పెళ్లాం. పిల్లాజెల్లా యింకా ఎవరూ లేరు. రాత్రింపవళ్ళు కలవరింతలు. దగ్గిరకొస్తే మిటకరింతలు. పలకరిస్తే వెక్కిరింతలు. చెయ్యేస్తే జలదరింతలు, యివిమాత్రం తప్పినాయి కావు శాస్త్రిగారికిసుశీలవల్ల. "సరసిజనేత్రి నీముఖము చందురుడే నిజమౌను కానిచో నొసలిపశ్చిమజాలమగు నిగ్గగు వెన్నెలగాయు నాయటంచగుడు గవృద్ధ భర్తమనగా యువతీమణి బల్కె నాటనో .........మామకాక్షియుగ పారసముల్ వికాసింపని త్రోవనే" అనిఅన్నట్లు. ఆమెకు భోగంఅనుభవించాలని మగని మాటెట్లావున్నా తనకు మాత్రము ముద్దులకు ముచ్చట్లకు లోపము చేసుకోనేదికాదు. స్వగృహంచేత దర్జాగా కాలక్షేపంచేస్తూయుండేది విడో వరబ్లు యింట్లోలేకపోవడంచేత యీయనస్వస్థలములో నుండుటచేత వ్యవసాయమే చెయించుకుంటూ వుండేవాడు

యెలాగైతేనేమి సుశీలకు సుందరమ్మకు స్నేహం కల్సింది. యేలాగంటారా? యేచెరువుకెళ్లేటప్పుడో లేదా నెలకోమూడురోజులు యింటిలో వుండకూడదూ వారి ఆసమయమప్పుడో కల్సింది స్నేహం. స్నేహమధికమవడంచేత సదా సుశీల సుందరమ్మతోనే యుంటూయుండేది. శాస్త్రిగారికి మాత్రం అనుమానం లేదు.

594

ఎందుచేతనంటే అప్పుడే విశ్వం ఒకసత్తర కాయ లాగడంచేత. విశ్వానికిమాత్రం శాస్త్రి గారి క్షేత్రం చాలా మంచిదనీ (యితని పొలం పక్కనే యుండుటచేత) మంచిపంట పండుతుం దని తను స్వయముగా చూస్తూయుండుటచేత ఆభూమి సేద్యం చేద్దామనే కుతూహలంవుండేది డబ్బు చాలా సంపాదిద్దామనెడి ఉద్దేశ్యంతో.

ఒకనాడు శాస్త్రిగారు భోజనంచేసి అరుగు పై కూర్చొని పొడుము పీల్చుకుంటూ యుండగా విశ్వం వెళ్ళి కుశల ప్రశ్నలు వేసి వ్యవసాయం భోగట్టా యెత్తాడు విశ్వం—అయ్యా! మీ భూమి సిస్తుకిస్తున్నారా భాగమా?

శాస్త్రి—ప్రస్తుతం నాకు స్వస్థతలేకపోవుటచేత ఓపికలేకపోవుటచేత భూమి సిస్తుకే యిస్తున్నాను. పూర్వం నేనే స్వయముగా చూసుకొనేవాడిని.

విశ్వం—అలాగైతే భాగానికి యివ్వకూడదూ మీభూమి చాలా బాగా పండుతుంది. దానికి మంచి ఆధారాలు వున్నాయి.

పాపము అమాయకపు శాస్త్రుల్లు.

శాస్త్రి—అలాగే గాని యీవూళ్లో భాగానికి యెవరూ తీసుకోరండీ.

విశ్వం—'అయ్యో! పిచ్చా యిదెంతపనండీ నేనుసాగుచేస్తాగా నాభూమితోబాటు నాకు యిప్పించండి' అని అన్నాడు. ఆప్రకారమే శాస్త్రి అతనికి భూమి స్వాధీనం చేసాడు. అమాయకంగా.

ఇక శాస్త్రిగారి సంతోషమునకు మేరలేదు. తనకు లేక లేక అరవయవయేట కుమారుడు కలగడంచేత. (దెబ్బదివ పని వచ్చింది చదువుకోక మన్ను కొట్టుకుంటావా అన్నట్లు) ఆనాడు బాలసారె వుత్సవం. అప్పుడు బ్రాహ్మణ బృందం తయారు. అందులో పెద్దభొట్ల రామశాస్త్రి పప్పుభొట్ల పేరయ్య, అవకతవకుల అవధాని, పిండిపోకల పిచ్చయ్య, కూరగోకుల కూలమ్మ, కరక్కాయశాస్త్రి ముఖ్యులు. యెవరైనా వెలి అనేవాళ్లున్నారా! ఎందుచేతనంటే అరవయి యేండ్ల వృద్ధునికి పసునాలుగుయేండ్ల పిల్లనిచ్చి కొడుకేమిటి అని దెప్పిస్తే బాగానేవుండి అసిరకమే గణించేవాడొకడు గుణించేవాడొకడు యున్నట్లు ఎలాగైతేనేమి బాలసారె పూర్తిఅయినది. మరి వారంరోజులకల్లా శాస్త్రిగారికి ధర్మరాజుగారి వద్దనుంచి పెద్దలేఖవచ్చింది. అందు 'మీరుశొప్పుక యిచ్చుటకు వెళ్ళిపోరాపలెను. న్యూ మద్రాసు స్నఫ్ తయారగుచున్నది. ఆలస్యం చేయరాదు! యీ లేఖ చూడగానే సర్వంమీద ఆశచేతనో లేక పెద్దలిమాట తిరస్కరించలేకనో గాని బయలు దేరారు ఎవ్వరితోను చెప్పకుండా లాడీ బీడీ బిగించి. 'నుదుటన్ వ్రాసిన వ్రాలు తప్పునుగదా నూరేండ్లు చింతించినన్' అన్నట్లు పాపం సుశీలకు వైధవ్యం తప్పిందిగాదు. కుమారుని తీసుకొని పుట్టింటికి పోయింది. అచ్చట పురాణకాల క్షేపం చేస్తూయుండేది.

మన రాండు ఓగిల్ రాన్నకేమన్ను లాగనూ రౌండుగుళ్ళు అన్నీకలసి వూరూరికి మఠం అని స్థాపించడం మొదలుపెట్టినట్లు సుశీలకూడా ఒకమఠం కట్టించింది. అచ్చట నిబోధనలు అందరూ మఠంలో చేరవచ్చు మీరూ, వారూ అను విచక్షణలేదు. మఠంచుట్టూ పూలచెట్లు వేసి చూచుటకింపుగా చేసింది. అందంఅయిన పుష్పం

మూడిసరిర్వాత వాసనచూద్దామని ఉండకతప్ప దు, కోద్దామనెడి వుద్దేశ్యం పుట్టకపోయినా! ఆప్రకారమే సుశీలగారి మఠంలోకి ఎప్రితీవారు వెళ్ళక తప్పేదికాదు. అది రాధారి అవడంచేత పుష్పం చేతికిచ్చినతర్వాత వాసనచూడనివారుం టారా! యిలా సుశీల మఠంలో ముక్తిపొంది పోతోంది.

విశ్వంగారికి వాని వ్యవసాయంమీద విసుబు కల్గి (పంటలు మెటాముటీగా వుండడంచేత) బయలుదేరాడు దేశాటనాన్కి. తాత పోయి నప్పుడు మాత్రిం ఒక పత్రిం అప్పజెప్పాడు సేద్యం విషయమై వ్రాసి అందు "పిల్లలారా! సేద్యా అతి జాగరూకతతో చేయవలెను. భూ మికి తగినట్టు ఖాయిదా యుంచనియెడల సస్యం అంతా పశువులపాలగును. యితరులను నమ్మి విడువరాదు. సంతలో చింతపండన్నట్టు సస్యం అపహరించినా మనకు తెలియదు. జాగ్రిత్త! జాగ్రిత్త! జాగ్రిత్త!" అని వున్నది. అది విశ్వా నికి మాత్రిం తెలుసుకాని తన భూమిలోనికి యెవరూ రారని జాగ్రిత్త అయినది అని మరే మీగా భయములేదని బయలుదేరి పోయాడు

'స్త్రీబుద్ధిః ప్రళయాంతకః' అన్న సామ్య ప్రకారం స్త్రీని నమ్మరాదు. ఎంతమంచిదైనా విశ్వం జోగిపురం చేరాడు. అచ్చట కుటుంబరా వుగారి యింట బసచేసాడు. ఆయన మంచి డబ్బుకలవాడు, ముఖాసాదారు. భార్య రూప వతి. గుణవంతురాలు. అయితేనేమి 'వినాశ కాలే విపరీతబుద్ధిః' అన్న సామ్యప్రకారము యీమెకు బుద్ధి చెంచలించింది. విశ్వం కుటుంబ రావుగారి దయసంపాదించి వారిదగ్గర గుమస్తా గా ప్రవేశించాడు. ఆ కుటుంబరావుగారి యిల్లా లు పరిచయంచేత యేగోటూ లేకుండా సదుపా యంచూస్తూయుండేది. కాని కొద్దిరోజులకల్లా కుటుంబరావుగారికి యీభోగట్టా తెలిసి వెడల గొట్టేను. పాపం నిర్భాగ్యపుకోజులు! బయలు దేరి స్వస్థలంవచ్చేసాడు. అయితే భార్య పాపం కొద్దికాలం చూచి పవిత్రాత్మకత ఆమె యు మతాభిమానం విడిచి పైవానిని పెండ్లాడింది. ఇక విశ్వం యేమిచేయగలడు. భార్యకు చదువు రావడం వీనకొంప మునిగింది. యిక యితను చేసిన పాపాలను విచారించి సన్యసించి ముక్తి పొందుదామని బుద్ధి పుట్టింది. ప్రస్తుతం యిట్టివే పాలకు డబ్బక్కరలేనుగామరి. సన్యసించాడు తెగించి యెవరితోను చెప్పకుండా. మొన్న రైలులో వెళ్తూయున్నప్పుడు నాకు కాషాయ వస్త్రాలతో కనుపించాడు విశ్వం. దగ్గరకెళ్ళేను. కుశలప్రశ్నలు వేశాను. పాపం పూసగుచ్చి నట్లు భోగట్టాఅంతా చెప్పుకొచ్చాడు. చిన్ననాటి స్నేహంకాదూ మరి. ఆకథఅంతా యీపత్రిక ద్వారా తమకు విశదపర్చుకున్నా క్షమించండేం యిక శెలవు.